ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 13.05.2025 సమయం: 07.20 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆపరేషన్ సిందూర్ కు తాత్కాలిక విరామమేనని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. రాబోయే రోజుల్లో పాకిస్తాన్ తీసుకునే చర్యలను పరిశీలిస్తామని జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో ఆయన స్పష్టం చేశారు.

2. భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఇరుదేశాల సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరళ్లు చర్చలు జరిపారు.

3. ఉద్రిక్తతలకు తెరదించకపోతే వాణిజ్యం నిలిపేస్తామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యల్ని భారత్ తిప్పికొట్టింది.

4. ఐపీఎల్ 2025లో మిగిలిన మ్యాచ్‌లు ఈ నెల 17 నుంచి ప్రారంభం అవుతాయి. ఈ మేరకు షెడ్యూల్ విడుదల అయింది.

## PM ADDRESS

ఆపరేషన్ సిందూర్ కు తాత్కాలిక విరామం ఇవ్వడం ముగింపు కాదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. రాబోయే రోజుల్లో పాకిస్తాన్ తీసుకునే చర్యలను, ఇచ్చిన హామీలకు ఏ మేరకు కట్టుబడి ఉందో పరిశీలిస్తామని ఆయన జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో స్పష్టం చేశారు. ఆపరేషన్ చేపట్టిన తొలి మూడు రోజుల్లోనే పాకిస్తాన్ దారుణంగా దెబ్బతిందని చెప్పారు. దీంతో బయటపడే మార్గం కోసం పాకిస్థాన్ ప్రపంచం మొత్తం తిరిగి అందర్నీ ప్రాధేయపడిందన్నారు. ఈనెల 10వ తేదీ మధ్యాహ్నం పాకిస్థాన్ సైన్యం మన డీజీఎంవోని

సంప్రదించిందని, తమవైపు నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు, సైనిక దుస్సాహసాలు ఉండవని పాకిస్థాన్ చెప్ప డంతో భారత్ కూడా వాటిని పరిగణనలోకి తీసుకుని ఆలోచించింద ని ప్రధాని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ కేవలం పేరు మాత్రమే కాదని, కోట్లా ది మంది ప్రజల మనోభావనల... ప్రతిబింబమని చెప్పారు. ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో ఆపరేషన్ సిందూర్ సరికొత్త ప్రమాణాన్ని నిర్దేశించింద ని, భారత్‌పై ఉగ్రవాదానికి పాల్పడితే గట్టి సమాధానం ఇస్తామని హెచ్చరించారు. ఉగ్రవాదంపై పోరులో ఐక్యమత్యమే మహాబలమన్న ప్రధాని ఈ యుగం యుద్ధానిది కాద ని... ఉగ్రవాదులది కూడా కాద ని స్పష్టం చేశారు. పాక్ సైన్యం, ప్రభుత్వం ఉగ్రవాదాన్ని పెంచి పోషించాయని, ఈ చర్యల వల్ల పాకిస్తాన్ తాను తీసుకున్న గోతిలో తానే పడుతుందని ప్రధాని చెప్పారు. ఉగ్రవాద శిబిరాలను, మౌలిక వసతులను ధ్వంసం చేయకపోతే పాకిస్తాన్ కు మనుగడ ఉండదని చెప్పారు. ఉగ్రవాదం-చర్చలు, ఉగ్రవాదం-వాణిజ్యం ఒకేసారి సాధ్యం కావని, ఒకేచోట నీళ్లు , రక్తం ప్రవహించవ ని ప్రధాని చెప్పారు. భారతదేశాన్ని , ప్రజలను రక్షించుకోవడానికి ఎంతపెద్ద నిర్ణయానికైనా వెనుకాడబోమని మోదీ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ లక్ష్యం సాధించడానికి భారత వీర సైనికులు విశేష శౌర్య పరాక్రమాలు ప్రదర్శించార ని చెప్పారు. సైనికుల వీరత్వం, సాహసం, పరాక్రమాన్ని ఈ దేశంలోని తల్లులు, సోదరీమణులు, ఆడబిడ్డలకు అంకితం చేస్తున్నా మన్నారు. భారత సోదరీమణులు, బిడ్డల నుదుటి సిందూరం తుడిచేయడానికి ప్రయత్నించిన ప్రతి ఉగ్రవాది, ఉగ్రవాద సంస్థలకు దాని పర్యవసానం ఏమిటో తెలిసి వచ్చిందని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

NSD

**REV DGMO-TALKS**

భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఇరుదేశాల సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరళ్లు చర్చలు సాగించారు. ఈ సందర్భంగా సరిహద్దుల్లో సైనిక చర్యల నివారణ మార్గాలపై చర్చించారు. సరిహద్దుల్లో మోహరించిన ఇరు దేశాలకు చెందిన సైన్యం తక్షణ కుదింపునకు అంగీకరించారు. ఇరువైపుల నుంచి ఒక్క కాల్పుల ఘటనా చోటు చేసుకోరాదని, ఒకరిపై ఒకరు

ఎటువంటి కవ్వింపు చర్యలకు దిగరాదనే అంశాలపై ఇద్దరు అధికారులు చర్చించారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

NSD

**BREAK**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

## MEA - INDIA US TRADE

ఉద్రిక్తతలకు తెరదించకపోతే వాణిజ్యం నిలిపేస్తామంటూ భారత్, పాకిస్థాన్‌లకు చెప్పామని.. ఈ క్రమంలోనే ఆ రెండు దేశాలూ కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ చేసిన వ్యాఖ్యల్ని భారత్ తిప్పికొట్టింది. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న సమయంలో ఆయా సందర్భాల్లో అమెరికా ప్రతినిధులతో భారత ప్రతినిధులు ఫోన్‌లో మాట్లాడారని.. ఎక్కడ కూడా వాణిజ్యం గురించి ప్రస్తావన రాలేదని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఆపరేషన్ సిందూర్‌పై మే 9న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మాట్లాడారని, అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రుబియో మే 8, 10వ తేదీల్లో భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్‌తో చర్చలు జరిపారని, మే 10న భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్‌తోనూ మాట్లాడార ని తెలిపింది. అయితే ఏ సందర్భంలోనూ రెండు దేశాల మధ్య వాణిజ్య అంశం ప్రస్తావనకు రాలే దని, కాల్పుల విరమణకు, వాణిజ్యానికి సంబంధం లేదని అధికార వర్గాలు తెలిపాయి. అంతకుముందు, భారత పాకిస్థాన్‌ల మధ్య అణు యుద్ధాన్ని తన యంత్రాంగం నిలువరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారంచెప్పారు. ముందుగా యుద్ధాన్ని ఆపితే అమెరికా భారీగా వాణిజ్యం చేస్తుందని రెండు దేశాలకు చెప్పినట్టు ట్రంప్ తెలిపారు.

NSD

## ARMY- DRONES SAMBA

భారత్-పాక్ మధ్య అంతర్జాతీయ సరిహద్దు వెంబడి జమ్మూకశ్మీర్‌లోని సాంబ సమీపంలో సోమవారం రాత్రి డ్రోన్ల కదలికలు కనిపించాయి. ఆపరేషన్ సిందూర్‌పై ప్రధాని నరేంద్రమోదీ తొలిసారిగా స్పందించిన కొన్ని గంటల్లోనే ఈ పరిణామం చోటుచేసుకుంది. ప్రస్తుతం పరిస్థితి పూర్తి అదుపులో ఉందని సైన్యం వెల్లడించింది.

NSD

**J&K- SCHOOLS**

జమ్మూ కశ్మీర్ లో సరిహద్దులతో సంబంధం లేని జిల్లాల్లో విద్యా సంస్థలు తిరిగి తెరవాలని ప్రభుత్వం నిర్ణయించింది. విద్యార్థులు, సిబ్బంది భద్రత దృష్ట్యా సరిహద్దు జిల్లాల విద్యా సంస్థలు మూసి ఉంచుతామని జమ్మూ కాశ్మీర్ విద్యా శాఖ మంత్రి సకీనా తెలిపారు.

NSD

## BJP - TIRANGA YATRA

ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంతో దేశ వ్యాప్తంగా తిరంగా యాత్ర పేరిట ఈరోజు నుంచి 11 రోజుల పాటు ర్యాలీలు చేపట్టాలని బిజెపి నిర్ణయించింది. ఈ యాత్ర ఈ నెల 23 వరకు కొనసాగనుంది. ప్రధాని మోదీ నాయకత్వ పటిమ , సాయుధ దళాల పరాక్రమాన్ని ప్రజలకు వివరించేలా ఇది కొనసాగనుంది. సామాజిక కార్యకర్తలను, మాజీ సైనికులను ఈ యాత్రలో భాగస్వామ్యులను చేస్తారు.

NSD

**IPL**

ఐపీఎల్ 2025లో మిగిలిన 17 మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్ విడుదల అయింది. మే 17 నుంచి మ్యాచ్‌లు తిరిగి ప్రారంభంకానున్నాయి. ఫైనల్‌తో సహా లీగ్ స్టేజ్‌లో 13, ప్లేఆఫ్స్ 3 మ్యాచులు జరగనున్నాయి. బెంగళూరు, జైపూర్, ఢిల్లీ, ముంబయి, లఖ్‌నవూ, అహ్మదాబాద్ లో మ్యాచ్‌లు జరుగుతాయి. ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపిన అనంతరం బీసీసీఐ షెడ్యూల్‌ను ఖరారు చేసింది. మే 29 క్వాలిఫయర్ - 1, 30న ఎలిమినేటర్, జూన్ 1న క్వాలిఫయర్ - 2, జూన్

3న ఫైనల్ నిర్వహించనున్నారు. అయితే , ప్లే ఆఫ్స్ మ్యాచ్‌ల వేదికలు ఇంకా ఖరారు చేయలేదు.

NSD

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం . తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**PM ADDRESS**

Prime Minister Narendra Modi has said that temporary suspension of Operation Sindoor is not a conclusion as India will continue to assess Pakistan's every move in the coming days to ensure that its future actions align with its commitments. Addressing the nation via video conference, the Prime Minister said that within the first three days of launch of Operation Sindoor, Pakistan suffered destruction far beyond its expectations. Mr Modi mentioned that following India's aggressive countermeasures, Pakistan began seeking ways to de-escalate, appealing to the global community for relief from rising tensions. The Prime Minister revealed that, after suffering severe losses, Pakistan's military reached out to India's Director General Military Operations-DGMO on 10th of May. Mr Modi noted that Pakistan, in its appeal, assured that it would cease all terrorist activities and military aggression against India. Mr Modi said, in light of this statement, India reviewed the situation and decided to temporarily suspend its counter-operations against Pakistan's terrorist and military installation.

Prime Minister Modi emphasised that Operation Sindoor is not just a name but a reflection of the emotions of millions of Indians. He described the Operation as an unwavering pledge to justice.

**[S/B -PM/ OPERATION SINDUR - 41 SECS]**

The Prime Minister declared that Operation Sindoor is now India's established policy in the fight against terrorism, marking a decisive shift in India's strategic approach. He stated that the operation has set a new standard, and a new normal in counter-terrorism measures.

The Prime Minister outlined three key pillars of India's security doctrine

and the first pillar is the Decisive Retaliation.

**[S/B -PM MODI ON THREE POINT AGENDA - 56 SECS]**

Underscoring that unity is India's greatest strength in the fight against all forms of terrorism, the Prime Minister reaffirmed that while this era is not one of war, it cannot be one of terrorism either

Prime Minister Modi criticised Pakistan's military and government for continuously nurturing terrorism, and warned that such actions will eventually lead to Pakistan's own downfall. He declared that if Pakistan seeks survival, it must dismantle its terror infrastructure as there is no other path to peace. He reaffirmed India's firm stance, stating that terror and talks cannot coexist, terror and trade cannot go hand in hand, and blood and water cannot flow together. Mr Modi sent the firm message to the world that any discussions with Pakistan will focus solely on terrorism and any negotiations with Pakistan will center around Pakistan-Occupied Kashmir (PoK).

**[S/B -PM MODI ON TALKS - 40 SECS]**

The Prime Minister saluted the armed forces, the military, the intelligence agencies and the scientists. He dedicated the valour, bravery, courage of armed forces under the Operation to every mother, sister and daughter of the country.

**SANJIO EP-I 12.05.2025**

**REV DGMO-TALKS**

Director General of Military Operation, DGMO level talks were held between India and Pakistan this evening. **Indian Army said in a statement that issues related to continuing the commitment that both sides must not fire a single shot or initiate any aggressive and inimical action against each other were discussed. It was also agreed that both sides consider immediate measures to ensure troop reduction from the borders and forward areas.**

**<><>Anand/2051 HRS**

**SHUKLA MP-I 13.05.2025**

**MEA - INDIA US TRADE**

India has rebutted US President Donald Trump's claim that he stopped the impending conflict between India and Pakistan by saying that he was going to do a lot of trade with the two countries. External Affairs Ministry sources said there was no reference to trade in the discussions between US

Vice President JD Vance and Prime Minister Narendra Modi on the 9th of May. Sources said that after Operation Sindoor commenced, US Secretary of State Marco Rubio also spoke to External Affairs Minister Dr S Jaishankar on 8th and 10th May and to NSA Ajit Doval on 10th May. They said there was no reference to trade in any of these discussions. In a press briefing, US President Donald Trump said that he promised to do a 'lot of trade' with India and Pakistan to make the countries agree to a ceasefire.

**CB/Suparna/0410**

**JEETENDRA:MS NP-I 12.05.2025**

**ARMY- DRONES SAMBA**

Indian Army has said that a small number of suspected drones were observed near Samba in Jammu and Kashmir which were being engaged. The Army said, there is no need to be alarmed.

**<><><>ANAND/MAIL/2256 HRS**

**SHUKLA MP-I 13.05.2025**

**ARMY-SITUATION (Take Suitably)**

Indian Army has said that no enemy drones are being reported at present. It said, the situation is calm and under full control.

**ANUPAM/0640**

**SHUKLA MP-I 13.05.2025**

**J&K- SCHOOLS**

Jammu and Kashmir government has decided to re-open schools and colleges in non-border districts of Jammu as well as Kashmir divisions from today. This was disclosed stated by Education Minister Sakeena Itoo in a social media post. The decision to open schools and colleges was taken after a comprehensive review of the ground situation in the aftermath of recent cross-border shelling incidents. The educational institutions in border areas will remain closed as a precautionary measure for safety of students as well as staff.

**CB/N. GULSHAN RAINA/JAMMU/MAIL/0512**

**BJP - TIRANGA YATRA**

The BJP will organise an 11-day long Tiranga Yatra across the country from

today following the success of Operation Sindoor. It has been organised as part of BJP's outreach to people about the Modi government's determined leadership and the valour of armed forces. The campaign which will continue till 23rd of this month will also involve prominent members of the society ex-servicemen and social workers. Party sources said the campaign's tone will not be overtly political but they are looking to galvanize people over an issue, which has drawn support from all sections of the society.

CB/Anand/0422